DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, ఫిబ్రవరి 10, 2026

## ములుగు మునిసిపాలిటీలో త్రిముఖ పోరు

- ఇంటింట ప్రచారం నిర్వహించిన మంత్రి సీతక్క
- టిఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్
- మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ముగింపు

8 లో






# "బఫర్ జోన్" బంగాళాఖాతంలోకి

### ఖైరతాబాద్ భూ దోపిడి వెనక అవినీతి ముఠా

- రియల్టర్ కి కొమ్ము కాసిన మూడు శాఖలు
- ముడుపుల మత్తులో అవినీతి అధికారులు
- లక్షల్లో చేతులు మారిన మామూళ్లు
- మామూళ్ల మత్తులో ప్రభుత్వ భూమి ధారాధత్తం
- అవినీతిలో రెవెన్యూ ఇరిగేషన్ జిహెచ్ఎంసి లదే కీలకపాత్ర

2 లో


వార్త
www.dd9vaartha.in
31 Jan 2026 - Page 1
100 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాపై..
కలెక్టర్ ఆరా?
కోట్ల రూపాయల భూమి ఆక్రమణలో ఎవరి వాటా ఎంత?

### ఎవరికీ పట్టని రూ. 100 కోట్ల ప్రభుత్వ భూ అక్రమణ

### నాలాలు కబ్జా కోరల్లోకి..

రూ. 100 కోట్ల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి మింగేసిన అక్రమార్కులకు అవినీతి అధికారులు అండగా ఉండడంతో ప్రభుత్వ ఆస్తికి పంగనామం పెట్టినా అడిగే వారే కరువయ్యారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి కీలక మంత్రులు ఉంటున్న మహానగరంలోనే కబ్జాల దందా యదేచ్ఛగా సాగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. రియల్టర్ ల అక్రమ దందాలకు అడ్డు అదుపులేని పరిస్థితులు నెలకొనడం తో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ప్రశ్నార్ధకంగా మారింది. రియల్ ఎస్టేట్ ముసుగులో నిబంధనలకు మంగళం పాడుతున్న రియల్ వ్యాపారులు బరితెగించి మరీ కబ్జాలకు పాల్పడుతూ తమ అనైతిక దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నా ప్రభుత్వపరంగా ఎలాంటి చర్యలు తీసుకునే పరిస్థితులు లేకపోవడంతో భాగ్యనగరంలో అక్రమార్కుల సమాంతర పాలన కొనసాగుతోంది. ప్రభుత్వ ఆస్తుల కైంకర్యానికి అటు అవినీతి అధికారులు ఇటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముఠాగా ఏర్పడి ఒక పద్ధతి ప్రకారం కబ్జాల తంతును కొనసాగిస్తున్నారు కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు ఓవైపు అన్యాక్రాంతమవుతున్న పాలకులు తెలిసీ తెలియనట్లుగా వ్యవహరించడం పాలనా వైఫల్యానికి అద్దం పడుతుంది. లంచాలకు మరిగిన అవినీతి అధికారులు నిబంధనలకు పాతరేసి మరి అక్రమార్కులకు ప్రభుత్వ భూములను దారాదత్తం చేసే పనిలో కీలక పాత్ర పోషించడం దారుణం. కళ్ళముందే కోట్లు విలువ చేసే భూములు అడ్డదారిలో అడ్డగోలుగా ఆక్రమించుకుంటున్న దోపిడీ తంతుపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే ఈ దొంగాట వెనక ప్రభుత్వ పెద్దల హస్తం కూడా ఉందని అనుమానాలు వ్యక్తం అయ్యే అవకాశాలు లేకపోలేదు.

డిడి9 వార్త,స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం,హైదరాబాద్ :




## మంథని మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

### మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని, ఫిబ్రవరి 9 (డిడి 9 వార్త) మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజున మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు విగ్రహం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు.




9 లో

## నియోజకవర్గమే నా కుటుంబం

- మీ ఆశీర్వాదంతోనే 30 ఏళ్లుగా రాజకీయాలలో ఉన్నా
- బిఆర్ఎస్, బిజీపిలతో అభివృద్ధి జరగదు
- బిఆర్ఎస్, బీజేపీకి ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లే
- రాజయ్య 15ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి ఏం చేశాడు
- నన్ను తిట్టడానికే బిఆర్ఎస్ పార్టీ రాజయ్యను కూలీగా పెట్టుకుంది
- ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం కావాలి
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

11 లో











# "బఫర్ జోన్" బంగాళాఖాతంలోకి

## నాలాలు కబ్జా కోరల్లోకి..

- ఎవరికీ పట్టని రూ. 100 కోట్ల ప్రభుత్వ భూ అక్రమణ
- ఖైరతాబాద్ భూ దోపిడి వెనక అవినీతి ముఠా
- రియల్టర్ కి కొమ్ము కాసిన మూడు శాఖలు
- ముడుపుల మత్తులో అవినీతి అధికారులు
- లక్షల్లో చేతులు మారిన మామూళ్లు
- మామూళ్ల మత్తులో ప్రభుత్వ భూమి ధారాధత్తం
- అవినీతిలో రెవెన్యూ ఇరిగేషన్ జిహెచ్ఎంసి లదే కీలకపాత్ర

**డిడి9 వార్త,స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం,హైదరాబాద్ :** హైదరాబాద్ జిల్లా ఖైరతాబాద్ రెవిన్యూ మండలం బ్రాహ్మణవాడి పరిధిలోని సర్వే నెంబర్ 210 లో రూ. 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైన వ్యవహారంలో అధికారుల తీరు విమర్శలకు దారితీస్తుంది. ఖైరతాబాద్ లో ప్రభుత్వ భూమి కబ్జాకు సంబంధించిన విషయాన్ని వివరిస్తూ డిడి 9 వార్త లో వెలువడిన వరుస కథనాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించా రు. ప్రభుత్వ భూమి కబ్జా తో పాటు అక్కడ జరుగుతున్న నిర్మాణాలకు సంబంధించి సాగుతున్న దొడ్డిదారి వ్యవహారాలపై పట్టించుకునే వారే లేకుండా పోయారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు బఫర్ జోన్ నిబంధనలకు మంగళం పాడి ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నా ప్రశ్నించే దిక్కే లేకుండా పోయింది.. అక్రమాలకు పాల్పడుతున్న వ్యాపారులు కూకట్ పల్లి నుండి ప్రవహించే నాలాలను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం అధికారుల పనితీరును ప్రశ్నించేలా చేస్తుంది. అటు ప్రభుత్వ భూమి కబ్జా విషయంలోనూ ఇటు అక్రమ నిర్మాణాల వ్యవహారాలకు సంబంధించి అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో తూగుతూ రియల్ ఎస్టేట్ మాఫియాకు కొమ్ము కాయడం విశేషం. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ మహానగరంలో ప్రభుత్వానికి సమాంతరంగా పాలన చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియా కు ప్రభుత్వంలోని కొందరు పెద్దలు సైతం సహకరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ భూమి ఆక్రమణకు సంబంధించి రెవెన్యూ ఇరిగేషన్ శాఖల జాయింట్ సర్వే లేకుండానే క్షేత్రస్థాయి పరిశీలన జరగకుండానే 1027 చదరపు గజాల భూమికి లీగల్ అనుమతులు రావడం వెనక అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి దీనికి సంబంధించి జిహెచ్ఎంసి ఇచ్చిన అనుమతులపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. అవినీతి అధికారులు లక్షల్లో ముడుపులు తీసుకొని కబ్జాలకు ప్రోత్సహిస్తున్నారని ఆరోపణ నేపథ్యంలో విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ హరి చందన ఈ వ్యవహారంలో రహస్య విచారణ చేపట్టినట్లు తెలిసింది,జిల్లా కలెక్టర్ ఇప్పటికే ఈ విషయం పై సమగ్ర సర్వే జరిపి నివేదిక ఇవ్వమని ఆర్డిఒ కి ఆదేదించినట్లు డిడి9 వార్త కి తెలిపారు,అంతేకాదు ఆయా శాఖల అధికారులు అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నట్లుగా వస్తున్న ఆరోపణల పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ తో విచారణ జరిపి శాటిలైట్ సర్వే చేపడితే తప్ప నిజ నిజాలు బయటకు రావనే భావన ఇక్కడ వాసుల్లో నెలకొంది .కబ్జాలకు పాల్పడిన రియల్ వ్యాపారాలు వెనక పెద్ద స్థాయి వ్యక్తులు ఉన్న నేపథ్యంలో 100 కోట్ల విలువైన భూమిని తిరిగి తీసుకునే విధంగా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నా రనేది ప్రశ్నార్ధకంగా మారుతుంది. భూ కబ్జాలకు సంబంధించి జిల్లా కలెక్టరకి ఒక అవగాహన వచ్చినప్పటికీ రియల్ మాఫియా కు ఎదురెడ్డి చర్యలు తీసుకుని అవకాశాలు ఉంటాయా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవడం బఫర్ జోన్ నిబంధనను బంగాళాఖాతంలో నెట్టేసి నాళాలను ఆక్రమించేస్తూ అడ్డగోలు నిర్మాణాలు చేపడుతున్న రియల్ మాఫియా పై ప్రభుత్వం దృష్టి సారించి చర్యలు తీసుకున్నట్లయితే మహానగరంలో కబ్జాల దందాకు అంతులేకుండా పోయే పరిస్థితులు నెలకొంటాయి ఖైరతాబాద్ కేంద్రంగా సాగిన 100 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాపై ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజల అభిప్రాయపడుతున్నారు.







100 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాపై..
కలెక్టర్ ఆరా?


13 వార్త DD9 Vaartha
బుధవారం ఫిబ్రవరి-4-2026
ఖైరతాబాద్‌లో భూ దందా
శఠగోపం
కలెక్టర్ ఆరా?


2 వార్త DD9 Vaartha
శనివారం జనవరి-31-2026
100 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాపై..
కలెక్టర్ ఆరా?


2 వార్త DD9 Vaartha
శుక్రవారం జనవరి-30-2026
రూ.100 కోట్ల..
ప్రభుత్వ భూమికి
శఠగోపం





# ములుగులో మంత్రి సీతక్క విస్తృత ప్రచారం

- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- ములుగును సమగ్ర అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్ ప్రభుత్వంతో రాష్ట్ర అభివృద్ధి
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**డీ డీ 9వార్త, ములుగు బ్యూరో**

కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులను గెలిపించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికలను పురస్కరించుకొని ఆమె విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ములుగు మున్సిపాలిటీలోని 20 వార్డు సభ్యులకు అందరినీ గెలిపిస్తే ములుగు పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చెందుతుందని రేవంత్ రెడ్డి సర్కారు అందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అభ్యర్థులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్ హైస్కూల్ ను సందర్శించిన జిల్లా ప్యానల్ టీం బృందం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో**

వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు ములుగు జిల్లా ప్యానల్ టీం సభ్యుల బృందం సందర్శించి పాఠశాల సమగ్ర ప్రగతిని పరిశీలించింది. విద్యా ప్రగతికి సంబంధించిన విషయాలతో పాటు పాఠశాల మౌలిక వసతులపై కూడా ఆరా తీసింది. విద్యార్థుల హాజరు శాతం, గ్రేడుల వివరాలు పరిశీలించిన పిమ్మట మౌలిక వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత, ఆహ్లాదకరమైన వాతావరణం, ఆర్ ఓ ప్లాంట్ ద్వారా మంచినీటి లభ్యత, మరుగుదొడ్ల సక్రమ నిర్వహణ, రుచికరమైన మధ్యాహ్న భోజనం తదితర విషయాల్లో పాఠశాల సక్రమ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ బృందంలో జనగాం. బాబురావు, హాజి, శ్రీనివాస్ దేహమూద్, హమీద్, నాగేశ్వర్ రావు ఉదయం ప్రార్థన సమయం నుండి సాయంత్రం పాఠశాల ముగిసే వరకు పాఠ్యాంశాలతో పాటు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

# బి.ఆర్. ఎస్ లో చేరిన సీనియర్ జర్నలిస్ట్ బేతి సతీష్ యాదవ్

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బేతి సతీష్ యాదవ్ బీ.ఆర్.ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు బి. ఆర్. ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్టీ లో చేరారు. ఈ మేరకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బి.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబులు సతీష్ కి కండువా కప్పి బి. ఆర్. ఎస్ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బి. ఆర్. ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ రాబోయే రోజులు బీ ఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. మేధావులు, వక్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. గత 15 సంవత్సరాలుగా మీడియా లో ఉండి



ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేసిన సతీష్ పార్టీలో చేరడం అభినందనీయమని కొనియాడారు. బి. ఆర్.ఎస్ పార్టీ బలోపేతానికి సతీష్ కృషి చేయాలని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో మంచి గుర్తింపు ఉన్న సతీష్ తమ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ములుగు జిల్లా కోసం జర్నలిస్ట్ లతో కలసి బ్రాహ్మణపల్లి చెక్ పోస్ట్ నుంచి ములుగు వరకు పాదయాత్ర నిర్వహించిన సతీష్ కి తమ పార్టీ లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం వారు సతీష్ సమావేశమై పార్టీ బలోపేతం కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేష్, పోరిక గోవింద్ నాయక్, సకినాల భవాని, భూక్య జంపన్న, ములుగు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేముల బిక్షపతి, ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, నర్సాపూర్ సర్పంచ్ గై రుద్రమదేవి, సీనియర్ నాయకులు బిక్షపతి, లింగాల రమణారెడ్డి, పోశాల వీరమల్లు, చింతి రెడ్డి ప్రసాద్ రెడ్డి, చింతి రెడ్డి అనోజ్ రెడ్డి, చింతి రెడ్డి రవీందర్ రెడ్డి, వీరబోయిన సాంబయ్య యాదవ్, సోమిరెడ్డి రవి, బోయిని చిన్న రవి, మెరుగు సతీష్, భాష వేణి అశోక్ యాదవ్, బోయిన సాదయ్య, కొలనుపాక రవీందర్, గువ్వ వీరస్వామి, భాషవేన జ్ఞానేందర్ యాదవ్, చింతం ప్రకాష్, చల్ల గుండ రాజు, కార్పోతుల సత్యం, మూల రత్నాకర్, జనగాం రవీందర్, పోరిక హర్జి నాయక్, ఆషాడపు దేవేందర్, ఎండి అలీ మియా, విజేందర్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## 9వ డివిజన్ బి ఆర్ ఎస్, అభ్యర్థి కోలుగురి సాయి(చింటు)కి మద్దతుగ తెలుగుదేశం

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 9:**

రామగుండం బి ఆర్ ఎస్,పార్టీ నాయకులు కోలుగురి సాయి (చింటు)కార్పొరేషన్ ఎన్నికల్లో 9వ డివిజన్ అభ్యర్థిగ ముందంజలో ఉన్నారు, ఆయనకి మద్దతుగ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రచారంలో పాల్గొనడం అతనికి మద్దతుగ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.కోలుగురి సాయి (చింటు)టి ఆర్ ఎస్, విద్యార్థి నాయకునిగా అందరికి సుపరిచితుడు అంతే కాకుండా మృధుస్వభావి తన వంతు సహాయం చేసే వ్యక్తిగ అందరికి పరిచయం ఉన్న కోలుగురి సాయి (చింటు)ని బి ఆర్ ఎస్,స్వాగతహించడం వారికీ డివిజన్ ప్రజల మద్దతు లభించడం ఇంకా తెలుగుదేశం పార్టీ మద్దతుగ రావడం డివిజన్ ప్రజల ఆశీర్వాదం ఉండడం వంటివి తన గెలుపు ఖాయంగా చెప్పుకోవచ్చు అందరి అభిమానం ఉన్న నాయకున్ని గెలిపించుకోవాలని యువత ప్రజలు చొరవ చూపడం గమనించదగ్గ విషయం.ఈ కార్యక్రమంలో టి డి పి, నాయకులు బేక్కం వీరేందర్, భూక్య దీపక్ కుమార్ నాయక్, పుల్యాల రవి, దావా దుర్గ శంకర్, కాంపెల్లి ప్రతాప్, మంద మధుకర్, బి ఆర్ ఎస్, నాయకులు శనిగరపు శ్రీనివాస్, కలువల రాయమల్లు, రామగిరి మధుకర్ పాల్గొన్నారు.

# సేవ దృక్పథంతో నిరుపేద కుటుంబనికి అండగా SRR ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**జనగామ ఫిబ్రవరి 9(డిడి 9 వార్త)**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోనీ నిరుపేద కుటుంబనికి చెందిన గాడిపెల్లి సారయ్య (దళం) వారి ప్రథమ వర్ధంతి మరియు తిర్మలయాపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన ఉండడి నాగయ్య గారీ వారి దశదిన కర్మ సందర్బంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, *'SRR ఫౌండేషన్' ఆధ్వర్యంలో '50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్' సహాయం చేసిన SRR ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు





# లక్ష్మీదేవి పేట శివాలయంలో శివరాత్రి పూజలు

- గోడపత్రిక నా ఆవిష్కరించిన మంత్రి సీతక్క
- మంత్రిని ఆహ్వానించిన సర్పంచి బొమ్మ కంటి వంశావతి రమేష్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ఈ నెల 15 వ తేదీన లక్ష్మీదేవిపేట గ్రామములో కాకతీయుల కాలంలో నిర్మించిన పురాతన శివాలయం లో మహా శివరాత్రి సందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రిని మహా శివరాత్రి రోజున తప్పకుండా రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గ్రామ సర్పంచ్ బొమ్మ కంటి వంశవతి రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ కార్మిక సమ్మెను విజయవంతం చేయండిమహంకాళి శ్రీనివాస్

**జనగామ పాలకుర్తి ఫిబ్రవరి 9(డిడి 9 వార్త)**
ఏఐసీసీ టి యు కరపత్రం ఆవిష్కరణలో రాష్ట్ర నాయకులు మహంకాళి శ్రీనివాస్ ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వతంత్రోద్యమ పూర్వం నుండి కార్మిక సంఘాలు సమరశీల పోరాటాలు నిర్వహించి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి వేయటం సరి అయింది కాదని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను అనేక వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐసీసీటీయూ రాష్ట్ర నాయకులు మహంకాళి శ్రీనివాస్ తెలిపారు పాలకుర్తి మండల కేంద్రం లోని నల్ల నరసింహులు విగ్రహం వద్ద ఏఐసీసీ టీయూ జిల్లా, మండల స్థాయి నాయకులతో కలిసి ఆయన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసేందుకే నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి కార్మికుల మీద మోయలేని భారాలు మోపుతుందని అయన విమర్శించారు అనేక కార్మిక సంఘాలతో కలిసి ఫిబ్రవరి 12న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో గ్రామీణ ఉపాధి హామీ కూలీల నుండి మొదలుకొని ఈ సమ్మెలో పాల్గొని కార్మిక వ్యతిరేక

# ప్రాణదాత 'బోటు ప్రసాద్'కు సాహస రత్న పురస్కార

- రవీంద్రభారతిలో ఘనంగా సన్మానం
- గోదావరిలో ఎందరో ప్రాణాలను కాపాడినందుకు గుర్తింపు



**భద్రాచలం టౌన్ హైదరాబాద్ ( డిడి9 వార్త)**
ఎదుటివారు ఆపదలో ఉంటే 'మనకెందుకులే' అని వెనుకాడే ఈ రోజుల్లో.. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గోదావరి గర్భంలో చిక్కుకున్న ఎందరో బాధితులను కాపాడిన భద్రాచలానికి చెందిన కరకు ప్రసాద్ (బోటు ప్రసాద్)కు అరుదైన గౌరవం దక్కింది. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో 'హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్' సంస్థ ఆయనకు 'సాహస రత్న' అవార్డును ప్రదానం చేసింది.

**సొంత ప్రాణం కంటే పరుల ప్రాణమే మిన్న..**
పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో గోదావరి స్నానాలకు వచ్చే భక్తులు ప్రమాదవశాత్తు నదిలో మునిగిపోతున్నా, లేదా ఆత్మహత్యాయత్నానికి పాల్పడి నీటిలోకి దూకినా ప్రసాద్ తక్షణమే స్పందిస్తారు. వరద సమయాల్లోనూ అధికారులతో కలిసి సహాయక చర్యల్లో ముందుండి వందలాది మందిని సురక్షిత తీరాలకు చేర్చారు. ఆయన నిస్వార్థ సేవలను గుర్తించిన సదరు సంస్థ ఈ పురస్కారంతో గౌరవించింది.

**నాన్నే నాకు స్ఫూర్తి: ప్రసాద్**
అవార్డు అందుకున్న సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. "పదిమందికి సహాయం చేయడం, ముఖ్యంగా ప్రాణాపాయంలో ఉన్నవారిని కాపాడడం నాకు గొప్ప సంతృప్తిని ఇస్తుంది. నా తండ్రి నాకు మార్గదర్శి. తండ్రిని కోల్పోయిన బాధ నాకు తెలుసు, అందుకే ఏ బిడ్డ కూడా ఆ స్థితికి చేరకూడదన్నదే నా తపన. అధికారుల అభినందనలు, ప్రజల దీవెనలు నాకు మరింత బాధ్యతను పెంచాయి" అని పేర్కొన్నారు.
ఎలాంటి స్వార్థం లేకుండా మానవత్వమే పరమావధిగా శ్రమిస్తున్న ప్రసాద్ భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాలను కూడా అందుకోవాలని స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు ఆకాంక్షించారు.

# గిరిజన సంస్కృతిని ప్రతిబింబించేలా మ్యూజియం తీర్చిదిద్దడం అభినందనీయం

- - పాతతరం ఆచారాలను నేటి తరం గౌరవించాలి
- - ఐటీడీఏ మ్యూజియంను సందర్శించిన సుజాతనగర్ పీఎం శ్రీ పాఠశాల విద్యార్థులు



**భద్రాచలం, ఫిబ్రవరి 09 (డిడి9 వార్త)**
తాతల కాలం నాటి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించడంలో గిరిజన మ్యూజియం కీలక పాత్ర పోషిస్తోందని సుజాతనగర్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి అన్నారు. సోమవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సుజాతనగర్ పాఠశాలకు చెందిన 160 మంది బాలురు, 125 మంది బాలికలు, 27 మంది ఉపాధ్యాయ సిబ్బంది విహారయాత్రలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా మ్యూజియంలోని గిరిజన కళాఖండాలను, వారు ఉపయోగించిన పురాతన వస్తువులను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. అంతరించిపోతున్న గిరిజన వారసత్వాన్ని కళ్లకు కట్టేలా మ్యూజియంను తీర్చిద్దారని ప్రశంసించారు. ప్రతి కళాఖండం వెనుక ఉన్న చరిత్రను తెలుగులో ముద్రించడం వల్ల విద్యార్థులకు సులువుగా అర్థమవుతోందని పేర్కొన్నారు. కోయ భాషా పరిరక్షణకు పీఓ కృషి అమూల్యం ముఖ్యంగా గిరిజన భాషా సంస్కృతులు కనుమరుగు కాకుండా, ఐటీడీఏ పీఓ రాహుల్ స్వయంగా కోయ భాషను నేర్చుకుని, దాని పరిరక్షణకు చేస్తున్న కృషి అభినందనీయమని రామ్మూర్తి కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తి పెరగడానికి ఇలాంటి విజ్ఞాన యాత్రలు దోహదపడతాయని, పాఠశాల విద్యార్థుల కోసం మ్యూజియం సందర్శనలో ప్రత్యేక ప్యాకేజీలు కల్పించడం సంతోషదాయకమని అన్నారు.

**ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థుల సందడి**
మ్యూజియం ప్రాంగణంలోని పాత కాలపు గిరిజన ఇళ్లు, అక్కడి ప్రశాంత వాతావరణం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు మ్యూజియం ప్రాంగణంలోనే సహపంక్తి భోజనాలు ముగించి, ఏర్పాటు చేసిన క్రీడా స్థలంలో ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు నరసింహారావు, పూర్ణమ్మ, మ్యూజియం నిర్వాహకులు మాధవి, చలపతిరావు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యకు పరిష్కారం

- చొరవ తీసుకొన్న వార్డు నెంబర్ ఉప్పర శీను



**బోనకల్,ఫిబ్రవరి09,(డిడి9 వార్త):**
బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని 11వ వార్డులో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు 11.వ వార్డు నెంబర్ ఉప్పర శీను ప్రత్యేక చొరవ తీసుకున్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ఆయన, గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ మరియు అధికారుల సహకారం తో అవసరమైన పనులను వేగవంతంగా చేపట్టిస్తున్నారు. మంచినీటి సరఫరా సక్రమంగా అందేలా పైపులైన్ మరమ్మతులు, నీటి వనరుల పరిశీలన వంటి పనులు కొనసాగుతున్నాయి. ఈ చర్యలతో 11 వ వార్డులో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
వార్డు నెంబర్ ఉప్పర శీను ప్రజా సమస్యలపై స్పందిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తుండటం అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు.

# అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికీ అండగా ఉంటాం

- ఐటీడీఏ ద్వారా జీవనోపాధికి పూర్తి సహకారం
- 'గిరిజన దర్బార్'లో వినతుల వెల్లువ
- సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ వెల్లడి



భద్రాచలం, ఫిబ్రవరి 09 డిడి9 వార్త

అర్హులైన ప్రతి గిరిజన కుటుంబం ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ఐటీడీఏ ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తెలిపారు.

సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని వివిధ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున యూనిట్ అధికారుల సమక్షంలో జనరల్ డేవిడ్ రాజ్ అర్జీలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గిరిజన దర్బార్‌లో పోడు భూముల సమస్యలు, రైతుబంధు రుణాలు, పోడు భూములకు పట్టాలు, వ్యవసాయ కరెంట్ మోటార్లు, సోలార్ విద్యుత్ కనెక్షన్ల ద్వారా బోరు బావుల అనుమతులు, ట్రైకార్ సబ్సిడీ రుణాలు, నూతన ఇసుక సొసైటీలు, పై చదువుల కోసం ఆర్థిక సహాయం, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకు ఆర్థిక వెసులుబాటు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు ఏర్పాటు, వితంతు మరియు ఒంటరి మహిళ పింఛన్లకు సంబంధించిన అర్జీలు పెద్ద సంఖ్యలో అందాయి. సమర్పించిన అన్ని అర్జీలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, ఆన్లైన్ విధానంలో నమోదు చేసి, విడతల వారీగా ప్రతి కుటుంబ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సున్నం రాంబాబు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్సీఓ గురుకులం అరుణకుమారి, ఏపీఓ పవర్ వేణు, ఏడీఎంహెచ్ఓ సైదులు, డీటీఆర్ఓ (ఎఫ్ఆర్) లక్ష్మీనారాయణ, పీవీటీజీ అధికారి గన్యా, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, జేడీఎం హరికృష్ణ, హౌసింగ్ ఏఈ హేమంత్‌తో పాటు ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

- అర్హులైన గిరిజన బాలబాలికలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి : ఐటీడీఏ ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్



భద్రాచలం, ఫిబ్రవరి 9 డిడి9 వార్త

తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో (ఈఎంఆర్ఎస్) ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం గిరిజన బాలబాలికలు సులభంగా దరఖాస్తు చేసుకునే విధంగా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసినట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్ తెలిపారు.

ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక సెల్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులకు అర్థమయ్యే రీతిలో పూర్తి అవగాహన కల్పిస్తూ, తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేయాలని సూచిస్తున్నారని ఆయన తెలిపారు.

సోమవారం నాడు ఈఎంఆర్ఎస్ పాఠశాలల ప్రవేశ పరీక్షకు సంబంధించి ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ దరఖాస్తు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతమంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన బాలబాలికల సౌకర్యార్థం ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసినందున అర్హులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఐటీడీఏ కార్యాలయానికి రాలేని విద్యార్థుల వివరాలను వారి సమీపంలోని నెట్ సెంటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయించి, ఆయా వివరాలను పాఠశాల ప్రిన్సిపాళ్లు సేకరించాలన్నారు.

నెట్ సెంటర్లలో ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం ప్రవేశ రుసుముగా కేవలం రూ.100 మాత్రమే తీసుకునేలా చర్యలు తీసుకోవాలని, అదనపు వసూళ్లు జరగకుండా నెట్ సెంటర్లపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈఎంఆర్ఎస్ పాఠశాలల పరిధిలోని గిరిజన గ్రామాల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆరో తరగతి ప్రవేశాలకు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, ఈఎంఆర్ఎస్ సిబ్బంది మహేష్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలి అభ్యర్థికి పద్మశాలి సంఘం మద్దతు

జనగామ ఫిబ్రవరి 9 (డిడి 9 వార్త)

జనగామ జిల్లా కేంద్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో 19 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి దోర్నాల అనిత వెంకటేశ్వర్లుకు మద్దతుగా సోమవారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం తరపున జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు ప్రచారంలో పాల్గొని మద్దతు తెలిపారు సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న దోర్నాల అనిత వెంకటేశ్వర్లు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసారి జరిగే ఎన్నికల్లో పద్మశాలీల సత్తా చాటాలని వారన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు చిల్పూర్ రఘునాథపల్లి పాలకుర్తి..జాఫర్గాడ్ మండలల అధ్యక్షులు గజ్జల దామోదర్ మాచర్ల సారయ్య,కరిమికొండ వెంకటేశ్వర్లు,డాక్టర్ మామిడాల సోమనారాయణ, రాష్ట్ర నాయకులు రాపోలు రామ్మూర్తి రాష్ట్ర మీడియా ఇన్చార్జి చింతకింది కృష్ణమూర్తి, కుమారస్వామి దోర్నాల రమేష్ జనగామ మాజీ కౌన్సిలర్ మచ్చ బాల్ నరసయ్య, కారంపూడి వెంకట నరసయ్య సంఘం





# జె ఎ సి ఆధ్వర్యంలో జరిగిన ఫిట్ సమావేశం

- ఈనెల 12 వ తేదీన జరిగే ఆల్ ఇండియా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు.

మణుగూరు. ఫిబ్రవరి 9 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు లోని కొండాపురం కె సి హెచ్ పి లో జేఏసీ నాయకులు పి. వీరభద్రం అధ్యక్షతన సోమవారం నాడు ఫిట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు పాల్గొని ఈనెల 12వ తారీకు జరుగు ఆల్ ఇండియా సమ్మెను ను జయప్రదం చేయాలని, పబ్లిక్ రంగ సంస్థలను కాపాడాలంటే ఈ సమ్మెను విజయవంతం చేయాలని, 44 చట్టాలు రద్దుచేసిన కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలాగా సమ్మెను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. వెలగపల్లి జాన్ ఐ ఎన్ టి యు సి,మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వరరావు ఏఐటియుసి,శ్రీను ,ప్రసాద్ ,ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలకు లయన్స్ క్లబ్ చేయూత

- రూ. 24 వేల విలువైన డెస్క్‌ల వితరణ

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 9 డిడి9 వార్త

మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు లయన్స్ క్లబ్ ముందుకొచ్చింది. మండలంలోని రామారావుపేట గ్రామం, ఒడ్డుగుంపు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం 'డాక్టర్స్ ఫ్యామిలీ లయన్స్ క్లబ్' సభ్యులు సోమవారం రూ. 24,000 విలువైన బెంచీలను (డెస్క్‌లను) అందజేశారు.

పాఠశాలలో మౌలిక వసతుల కొరత కారణంగా విద్యార్థులు నేలపై కూర్చుని ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన క్లబ్ సభ్యులు, ఈ విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థులకు సరైన వసతులు కల్పించినప్పుడే వారిలో చదువుపై ఆసక్తి పెరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె. జ్యోతి మరియు గ్రామస్తులు లయన్స్ క్లబ్ సభ్యుల ఉదారతను అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డాక్టర్స్ ఫ్యామిలీ సభ్యులు కమలా రాజశేఖర్, వనజ మోహనరావు, భారతి నారాయణ్ రావు, పవన్, సిద్ధారెడ్డి, నరసింహాచారి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కల్వచర్లలో మహాశివరాత్రి ఉత్సవానికి ఆర్జీ–3 జీఎం మధుసూదన్‌కు ఆహ్వానం

**మంథని, ఫిబ్రవరి 9 (డిడి 9 వార్త)**

ముత్తారం మండలం కల్వచర్ల గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు ఆర్జీ-3 జనరల్ మేనేజర్ మధుసూదన్‌ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు భక్తి శ్రద్ధలతో కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల శారద కుమారస్వామిని మధుసూదన్ అభినందించారు. మహాశివరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చేపడుతున్న చర్యలను ఆయన ప్రశంసించారు.

---



## అనారోగ్యంతో మండెపుడి విజయలక్ష్మి మృతి

- విజయలక్ష్మి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన సోదరుడు పల్లా కొండలరావు
- సంతాపం తెలిపిన తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు



**బోనకల్,ఫిబ్రవరి09,(డిడి9 వార్త):**

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన మండెపుడి విజయలక్ష్మి (68) సోమవారం సాయంత్రం మరణించారు.విజయలక్ష్మి గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్స తీసుకుంటూ ఇంటివద్దనే ఆమె తుదిశ్వాస విడిచారు. విజయలక్ష్మి కుమారుడు నరేష్ పెద్దబీరవల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ టిచర్ గా పనిచేస్తున్నారు. విజయలక్ష్మి పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు, చొప్పకట్లపాలెం గ్రామ ఉప సర్పంచ్ పల్లా కొండలరావు సోదరి కాగా ఆమె తండ్రి పల్లెప్రపంచం ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు పల్లా రామకోటయ్య గతనెల 27న మరణించారు.నిన్న ఫిబ్రవరి 8న పల్లా రామకోటయ్య సంస్మరణ సభ జరిగింది.మరుసటి రోజునే ఆ కుటుంబంలో మరో విషాదం చోటు చేసుకుంది. విజయలక్ష్మి మృతి పట్ల గ్రామ సర్పంచ్ కాటేపల్లి అశ్విని,మాజీ సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు, మండల సిపిఎం కార్యదర్శి కిలారు సురేష్,పల్లెప్రపంచం ఫౌండేషన్ సభ్యులు బోయినపల్లి అంజయ్య,కొండేటి అప్పారావు,రచ్చా మధులతో పాటు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.విజయలక్ష్మి నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు.

---

# ప్రజల సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

- అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి
- భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు



**భద్రాచలం, ఫిబ్రవరి 09 డిడి9 వార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని అన్నారు.

సోమవారం తన చాంబర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు హాజరై తమ విన్నపాలను అందజేశారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ, విద్యుత్, రెవెన్యూ శాఖలకు సంబంధించి మొత్తం 06 దరఖాస్తులు అందినట్లు ఆయన తెలిపారు. వీటిని వెంటనే ఆయా శాఖల అధికారులకు పంపిస్తూ, గడువులోగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

ప్రతి సోమవారం ప్రజావాణి

ఇకపై ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని తహసీల్దార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ (ICDS), విద్యుత్ శాఖ, ఐకేపీ (IKP) విభాగాలకు చెందిన అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

---

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం,ఫిబ్రవరి 09,(డీడీ9 వార్త):**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామ సర్పంచ్ భవిత, గ్రామంలో ప్రజల నివాసాలకు దగ్గరలో ప్రజలకు హాని కలిగించే విధంగా బాయిలర్ రైస్ మిల్లులను ఏర్పాటు చేస్తున్నారని, దీనిని నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన వి. శంకర్ నకిలి, కల్తీ కలుపు మందు వల్ల పంట నష్టం వచ్చిందని, కల్తి కలుపు మందు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం అర్బన్ మండలం 14వ డివిజన్ కు చెందిన మహ్మద్ మహబూబ్ అలీ వెలుగు మట్ల రెవెన్యూ సర్వే నెంబర్ 95 లో అక్రమంగా ఆక్రమించిన భూమి, దానికి సంబంధించి పొందిన ఫేక్ పట్టా పాస్ పుస్తకంపై దర్యాప్తు చేసి రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు



చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం శ్రీరామ్ నగర్ కు చెందిన కే. చక్రపాణి తనకు 2016 నుంచి 2019 వరకు దివ్యాంగుల పెన్షన్ వచ్చిందని, తనకు ఆగిపోయిన దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,డిఆర్డిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ,జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మునిసిపల్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఫిబ్రవరి 9,(డిడి9 వార్త) :**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మునిసిపల్ ఎన్నికలపై సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, సాధారణ ఎన్నికల పరిశీలకులు పవన్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో 5 మున్సిపాలిటీల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల పరిశీలకుల సమక్షంలో మూడవ ర్యాండమైజేషన్ పూర్తిచేసి పోలింగ్ బృందాలను ఫైనల్ చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామన్నారు.

ప్రతి మున్సిపాలిటీ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, అక్కడ పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ అందించామని, కౌంటింగ్ హాల్స్ నందు అవసరమైన ఏర్పాట్లు కల్పించామని కలెక్టర్ తెలిపారు.100 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు



చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విజయవంతంగా పూర్తి చేసామని, పోలింగ్ ముగిసిన వెంటనే సిబ్బందికి అవసరమైన టిఏ, డిఏ ల చెల్లింపులు జరిపేలా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి మున్సిపాలిటీకి ఒక ఇంచార్జి అధికారి ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించామన్నారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పటిష్టంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధంతి సందర్భంగా జనగామ
# అమ్మ క్యాంటీన్ లో అన్న సమర్పణ

**జనగామ ఫిబ్రవరి9(డిడి9) వార్త**

ఈరోజు కీర్తిశేషులు ఎక్కల దేవి యాదగిరి గారి 11వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు ఎక్కల దేవి వెంకటేశ్వర్లు గారు జనగామ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి మహా అన్న సమర్పణ నిర్వహించారు



*ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ, ఎక్కలదేవి యాదగిరి గారిని స్మరించుకుంటూ అన్న సమర్పణ ఏర్పాటు చేసినందుకు కుటుంబ సభ్యులకి ఎక్కల దేవి వెంకటేశ్వర్లు గారికి అమ్మ పౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు ఎక్కల దేవి యాదగిరి గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు

ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారు*

ఈ సేవా కార్యక్రమంలో ఎక్కలదేవి వెంకటేశ్వర్లు స్నేహితులు బొంతపల్లి నాగరాజు బి తులసి రామ్ నాయక్ జి మల్లేష్‌గౌడ్ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, మేక మహేష్ కోయాడ సూర్య పండుగ నరేష్,, గుగులోతు ప్రభాకర్ బింగి నరసింహులు, సిద్ధిరాల వెంకట్ ఎండి అఫ్రోజ్, కొయ్యడ విశ్వ, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

- **ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నలమాసు ప్రభాకర్ పిలుపు**

**మంథని, ఫిబ్రవరి 9 (డిడి 9 వార్త)**

మంథని మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నలమాసు ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మంథని మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, మంథని అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వాన్ని మరింత బలపరచాలని ఆయన సూచించారు. మంథని పట్టణం సమగ్రాభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే



సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఆహర్నిశలు కొనసాగుతున్న పారిశుద్యపనులు..!!

- **అద్దంవలె మెరుస్తున్న జాతర పరిసరాలు ,,,**
- **ఎంతొకృషిచేస్తూ సేవలందిస్తున్నఅధికారులు,,కార్యదర్సులు**
- **కార్మికుల సేవలు మరువలేనివిధమని,,అభినందనలు,,,**
- **కార్యదర్సుల కష్టాలు ఎవరు గుర్తించనివని,,కొనియాడే,,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 ఫిబ్రవరి 09**



మహజాతర సందర్భంగా భక్తులు ఇబ్బంది పడకుండా పంచాయితీ అధికారులు ఎంతొ సమయస్పూర్తితొ పనులు చేయిస్తున్నారు,,మేడారం రెడ్డిగూడెం,మేడారం ఊరిలో,,ఇంగ్లీష్ మీడియం నుంచి బస్టాండుదాక,,భక్తులు ఎక్కువగా విడిదిచేస్తారో ఆ ఏరియలలో చెత్తా,,చెదారం,,వ్యర్థాలు,,ప్లాస్టిక్ కవర్లు,,డిస్పోజల్ గ్లాసులు,,మేకలు,,కోళ్ల వ్యర్థాలు ఏరి ట్రాక్టర్ల లొవేసి డంపింగ్ యార్డుల్లొ పడవేస్తున్నారు,,మండలస్తాయి నుంచి జిల్లాస్తాయి దాక అధికారులు,,ప్రతిమండలం,,ప్రతిగ్రామం నుంచి పంచాయితీ కార్యదర్సులు పారిశుద్య పనులలో ఎంతొసేవలందిస్తున్నారు వాల్లసేలు కష్టమైనప్పటికి తప్పదని బావించి కలెక్టర్ ఆదేశాల మేడారకు,,పనులుచేపట్టి అందరిమన్నలు పొందారు చలితీవ్రత బాగా ఉన్నప్పటికి కార్యదర్సులు కష్టాలు వెలకట్టలేనివిధంగా ఉన్నాయని అధికారులు అభినందించారు,,చెత్తా,,చెదారం వ్యర్థాల దుర్వాసనలు భరించుతు పనులు చేయించడం ఎంతోకష్టంతొ కూడుకున్న పనులన్నారు తమ ఆరోగ్యాలను పక్కనపెట్టిపనులు భక్తులకోసం పాటుపడినారని అన్నారు,,ఇంకాభక్తుల రద్దీకొనసాగుతుంది ఎంతొ ఇబ్బంది అయినప్పటికి రోడ్లపైనీళ్లను ట్రాక్టర్లతొ చల్లిస్తు దుర్వాసన వెదజల్లకుండా స్ప్రేచేయించారు,,గతంలొకంటె ఈసారీ ఓచాలెంజిగా జాతరను తీసుకుని పనులుచేయించారు ప్రభుత్వం ఈపనుల పట్ల సంతృప్తిని వ్యక్తంచేసింది,,జాతరలొ ఉన్నటువంటి కోళ్లఫారాలు చికెన్ మటన్ కటింగు సెంటర్ల వద్ద జాగ్రత్తలు తీసుకుని షాపులయజమానులకు అవగాహన కల్పించారు,,



# సిఎం కప్ విజేతలైన జెఎన్టీయు మంథని విద్యార్థులకు అభినందనలు

**మంథని, ఫిబ్రవరి 9 (డిడి 9 వార్త)**

మంథని నియోజకవర్గ స్థాయి సిఎం కప్ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన జెఎన్టీయు మంథని కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ సోమవారం ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. మంథనిలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో జెఎన్టీయు మంథని విద్యార్థులు కబడ్డీ విభాగంలో ప్రథమ బహుమతి సాధించగా, వాలీబాల్ మరియు ఖో ఖో విభాగాల్లో ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను పేరుపేరున అభినందిస్తూ, రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో కూడా మెరుగైన ప్రతిభ కనబర్చి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, శారీరక విద్యా డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



# డబ్బ శశిరేఖను కౌన్సిలర్గా గెలిపించాలని

**బుర్గుపల్లి కృష్ణ యాదవ్***

నారాయణపేట మున్సిపల్ ఎన్నికల వేళ 20వ వార్డు రాజకీయ వాతావరణం వేడెక్కింది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని డబ్బ శశిరేఖ సోమవారం తన మద్దతుదారులతో కలిసి ముమ్మరంగా ప్రచారం మరియు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుంటూ, బ్యాలెట్ పేపర్‌లోని సీరియల్ నెంబర్ 4 ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ప్రచారంలో పాల్గొన్న ప్రముఖ రజక నాయకులు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మరియు బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బుర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. డబ్బ శశిరేఖ గెలుపు వార్డు అభివృద్ధికి నాంది పలుకుతుందని ధీమా వ్యక్తం చేశారు. వార్డులోని ప్రతి గల్లీ, ప్రతి సమస్యపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి శశిరేఖ అని, సామాన్యుల కష్టసుఖాలు తెలిసిన జననాయకురాలిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందని ఆయన పిలుపునిచ్చారు.

అభ్యర్థి శశిరేఖ మాట్లాడుతూ.. కౌన్సిలర్‌గా ఎన్నికైన తర్వాత వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల ఆశీస్సులు తనపై ఉంచాలని, సీరియల్ నెంబర్ 4 ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను విజయపథంలో నడిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. వెంకటేష్ యాదవ్,వార్డు ప్రజలు, కార్యకర్తలు మరియు మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క సహకారంతో నూతన సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- సీసీ రోడ్డు పనులను పరిశీలించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు



**బోనకల్,ఫిబ్రవరి09,(డిడి9 వార్త):**
తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక సహకారంతో మంజూరైన 12 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది,గ్రామంలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు,ఈ సంధర్భంగా నాయకులు మాట్లడుతూ ప్రజల ఇబ్బందులను గుర్తించి భట్టి విక్రమార్క చొరవతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు,ముందు ముందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహాకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతామని తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డ్ ఇంచార్జ్ మల్లాది లింగయ్య,బుంగ రాంబాబు,షేక్ సుభాని,ఎస్ కే జానీ, పటాన్,అఫ్జల్ దొంతిబోయిన బాబు ,బెజవాడ లక్ష్మయ్య,కాలనీవాసులు పాల్గొన్నారు.

## ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం

- బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించండి
- ములుగు జిల్లా ఏర్పాటు చేసింది కేసీఆర్
- టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జిల్లా అభివృద్ధి
- ఓటుతో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలి
- టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు
- టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రజలను కోరారు. ములుగులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఇన్చార్జి బడే నాగజ్యోతి, టిఆర్ఎస్ ములుగు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, నాయకులు సకినాల భవాని, రుద్రమదేవి అశోక్, గోవింద నాయక్ లు పాల్గొన్న సమావేశంలో లక్ష్మణ్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాను అభివృద్ధి చేసింది కేసీఆర్ మాత్రమేనని అన్నారు. ములుగు జిల్లా ఏర్పాటు, టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మెడికల్ కాలేజీ, ఏరియా ఆసుపత్రి, జిల్లా కలెక్టరేట్, గిరిజన యూనివర్సిటీలను ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే ములుగు జిల్లా ఏర్పాటుకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని సమ్మక్క సారలమ్మ జాతరకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యం రావడంలో కేసీఆర్ ప్రభుత్వం తీవ్ర కృషి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని, ప్రభుత్వం వచ్చాక ములుగు జిల్లా కేంద్రంలో పారిశుద్ధ్యం, తాగునీరు సమస్యలు పెరిగాయని ఆయన విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 5000 ఇళ్ల పట్టాలు ఇచ్చామని, రైతుబంధు, రైతు బీమా పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ములుగు జిల్లాను రద్దు చేసే కుట్ర చేస్తుందని దీనిపై మంత్రి సీతక్క స్పష్టమైన వైఖరిని తెలుపాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ ఎన్నికలు సామాన్య ప్రజలకు కాంగ్రెస్ నాయకులకు మధ్య జరిగే పోరాటం అని ఈ పోరాటంలో కాంగ్రెస్కు వ్యతిరేకంగా ఓటు వేసి తమ సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ములుగు మున్సిపాలిటీలో టిఆర్ఎస్ జండా ఎగిరేల స్థానిక ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



## ములుగు మునిసిపాలిటీలో త్రిముఖ పోరు

- ఇంటింట ప్రచారం నిర్వహించిన మంత్రి సీతక్క
- టిఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్
- మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం ముగింపు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. 20 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో సుమారు 13000 మంది ఓటర్లు ఉండగా, కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి అభ్యర్థులు బరిలో నిలిచారు. గత వారం రోజులుగా ఆయా పార్టీల అభ్యర్థులు ఇంటింటా తిరుగుతూ ఓటర్లను తమకే ఓటేయాలంటూ అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, బానోత్ రవిచందర్, వంగ రవి యాదవ్, టిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు మాజీ జెడ్పిటిసి బడే నాగజ్యోతి, టిఆర్ఎస్ నాయకులు రమేష్ రెడ్డి భవాని, రుద్రమ, బిజెపి పార్టీ నుండి జిల్లా అధ్యక్షులు బలరాంలు తమ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు ప్రచారం నిర్వహించారు. సోమవారం సాయంకాలానికి ఎన్నికల ప్రచారం నిలిపివేశారు.

**ములుగు జిల్లాలో ఈనెల 11న సెలవు**

ములుగు మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఈనెల 11న జరిగే పోలింగ్ రోజున స్థానిక సెలవు ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దివాకర్ టిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులు కల్పించారు ఎన్నికల కోసం వినియోగించే ప్రభుత్వ విద్యా సంస్థల భవనాలకు 10 11 తేదీలు సెలవులు ప్రకటించారు.

**ములుగు లో 144 సెక్షన్**

ఎన్నికల సందర్భంగా పోలీసులు 144 సెక్షన్ ప్రకటించారు.

## అరవై ఏండ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏంటో ఆలోచించాలే...

- కాంగ్రెస్ ఎప్పడు అధికారంలో ఉన్నా ప్రజలకు కష్టాలే
- ఓట్లు వస్తే నోట్ల సంచులతోవస్తున్న దుద్దిళ్ల కుటుంబం
- మన పిల్లల భవిష్యత్ ఆలోచన చేయని ఎమ్మెల్యే శ్రీధర్
- కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే మళ్లీ వసూళ్ల మొదలైతయ్
- బీఆర్ఎస్ హాయాంలో మంథనిరూపురేఖలు మార్చినం
- గొప్పగా ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, ఫిబ్రవరి 09 (డిడి 9 వార్త);**
ఆరవై ఏండ్లలో మంథని పట్టణాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎమ్మెల్యేలు పాలించి చేసిన అభివృద్ధి ఏంటో ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా చివరిరోజున పట్టణంలోని 13వ వార్డు మరియు పలు వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడుతూ అరువై ఏండ్ల పాలనకు పదేళ్ల పాలనను బేరీజు వేసుకోవాలన్నారు. తాను ఎమ్మెల్యేగా తన భార్య మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఉన్న సమయంలో అభివృద్ధికి బాటలు వేసి మంథని పట్టణ రూపురేఖలు మార్చిన విషయం అందరికి తెలుసునన్నారు. ఓ వైపు పట్టణ అభివృద్ధి చేసుకుంటూనే మరోవైపు ప్రజలను కడుపులో పెట్టుకుని వారి కష్టాలు తీర్చామని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉన్నా ప్రజలకు కష్టాలు, కన్నీళ్లు తప్పలేదని, ప్రజలను హింసపెట్టి లూటీ చేశారన్నారు. రెండేళ్లుగా ఇక్కడ పెద్ద పదవిలో ఉంటున్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఏనాడు ఈ ప్రాంత అభివృద్ధి, మన పిల్లల భవిష్యత్ గురించి ఒక్కశాతం కూడా ఆలోచన చేయాలేదన్నారు. పరిశ్రమలు, ఇండస్ట్రీలు ఆయన చేతుల్లోనే ఉన్నా ఎవరికి ఉద్యోగాలు పెట్టించలేదని, ఇక్కడ వ్యాపారాలు పెంచేలా, కులవృత్తులను రక్షించేలా ఆలోచన చేయలేదన్నారు. కేవలం ఓట్లు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకోవచ్చనే దుద్దిళ్ల కుటుంబం ఉందన్నారు. ఎమ్మెల్యేకు నోట్ల మీద ఉన్న శ్రద్ధ పేద ప్రజల ఆకలి కష్టాల తీర్చడంలో లేదన్నారు. కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే మళ్లీ వసూళ్ల మొదలుపెడుతారని, ప్రజలను రక్షించకుండా భక్షిస్తారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలకు రక్షణగా ఉండేది కేవలం బీఆర్ఎస్ పార్టీనేననే విషయాన్ని గుర్తించాలన్నారు. తాము అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇక్కడ ఏ మీటింగ్ పెట్టాలన్నా వర్తక, కిరాణ, పెట్రోల్ పంపులు, రైస్ మిల్లులు, ఫెర్టిలైజర్ దుకాణాదారులను పిలిపించి చందాలు వసూలు చేసేవారని, కానీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అలాంటి వాటి నుంచి విముక్తి కల్పించామని అన్నారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మన పిల్లల భవిష్యత్ గురించి ఆలోచన చేయాలంటే కర్రుకాల్చి వాత పెట్టినట్లు మనం ఓట్లతోనే బుద్ధి చెప్పాలని, మున్సిపల్ పరిధిలోని 13వార్డులోని బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఆనాడు కేసీఆర్ నాయకత్వంలో తాము అభివృద్ధితో పాటు ప్రజలకు సేవ చేశామని, ఈనాడు అధికారంలో లేకపోయినా ప్రజల్లోనే ఉంటూ ప్రజల కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి విషయంలో ఏనాడు రాజీ పడలేదని, ఆనాడు రేణుకా ఎల్లమ్మ దేవాలయ ఆలయ అభివృద్ధి నుంచి మొదలుకుని గౌడ సంఘంకు ప్రయోజనం చేకూర్చేలా పని చేశామన్నారు. తాము రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి సంఘానికి ఆదాయం సమకూర్చేలా ఆలోచన చేస్తే అక్కడ అడ్డుగా బస్టాండ్ నిర్మించారని అన్నారు. పదవుల కోసం పార్టీలు మారే నాయకులను దరి చేర్చుకోవద్దని, అలాంటి వారితో ఎప్పుడూ ప్రమాదమే ఉంటుందన్నారు. వాళ్ల మన ఆకలి కష్టాలు పట్టించుకోరని, కేవలం పదవులు ఉంటే చాలు అనుకుంటారని అలాంటి వారికి ఓటు వేస్తే వృదా అవుతుందన్నారు. పట్టణ ప్రజలు గొప్పగా ఆలోచన చేసి ప్రజాస్వామ్యం కల్పించిన గొప్ప ఆయుధమైన ఓట్లు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.





# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

- **మంథని మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం**

**మంథని, ఫిబ్రవరి 9 (డిడి 9 వార్త)**

మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజున మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు విగ్రహం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలకు నేరుగా అందజేస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. ఎక్కడా అవినీతి జరగకుండా సంక్షేమ ఫలాలు పేదలకు చేరుతున్నాయని, రానున్న రోజుల్లో మంథని పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంథని నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. మంథని మున్సిపల్ పరిధిలో 13 మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణానికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి వేగవంతం చేస్తామని చెప్పారు. పనిచేసే వారికే ఓటు వేయాలని, ప్రతిపక్షాలకు ఓటు వేయడం వృథా అవుతుందని స్పష్టం చేశారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలు అందిస్తున్నామని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను కోటీశ్వరులుగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. కుట్టుమిషన్ల ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మంథని మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, దరఖాస్తుదారులు వచ్చిన



వెంటనే పూర్తి వివరాలు సేకరించి వేగంగా పనులు పూర్తిచేస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో మంథనిలో ఐదు పడకల డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామని, ఎంపీడీవో కార్యాలయం సమీపంలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కాబట్టి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మంథని పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని, చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన 13 వార్డు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు మంథని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 13 వార్డుల కాంగ్రెస్ మున్సిపల్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఓడేడు గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలు, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం

**మంథని, ఫిబ్రవరి 9 (డిడి 9 వార్త)**

ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాతాదారులు, రైతులు, ప్రజలకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ వి.బి.ప్రసాద్ మాట్లాడుతూ, బ్యాంకులో ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనకు రూ.436 ప్రీమియంతో, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజనకు రూ.20 ప్రీమియంతో సులభంగా బీమా పొందవచ్చని తెలిపారు. 18 సంవత్సరాల



నుంచి 50 సంవత్సరాల వయస్సు గల వారు జీవన్ జ్యోతి బీమాకు, 70 సంవత్సరాల లోపు వారు సురక్షా బీమాకు అర్హులని వివరించారు. అలాగే ఓటీపీ, సీవీవీ, ఏటీఎం పిన్ నెంబర్లను ఎవరికి వెల్లడించకూడదని, అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఇదే సందర్భంగా కేడీసీసీ బ్యాంక్ కొత్తగా ప్రవేశపెట్టిన సౌభాగ్య స్థిర నిక్షేప పథకం వివరాలను తెలిపారు. ఈ నిక్షేపానికి 333 రోజుల కాలపరిమితితో 8.5 శాతం వడ్డీ లభిస్తుందని, ఇది ఇతర బ్యాంకుల కంటే అధికమని చెప్పారు. ఈ అవకాశం మార్చి 31, 2026 వరకు మాత్రమే ఉంటుందని, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బ్యాంకులో ప్రతి ఒక్కరూ సేవింగ్స్ ఖాతా తెరుచుకోవాలని, అలాగే పంట రుణాలు, గిరవి రుణాలు, విద్యా రుణాలు, గృహ రుణాలు తదితర రకాల రుణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఓడేడు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి, రైతులు, ఖాతాదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ములుగులో ఘనంగా పిఆర్టీయు ఆవిర్భావ దినోత్సవం

- **వ్యవస్థాపకులు యాదగిరికి పలువురు నివాళులు**
- **ఉపాధ్యాయుల సంక్షేమమే సంఘం ధ్యేయం**
- **జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు యాకూబ్ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

పి ఆర్ టి యు టి ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లాలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సమీపంలో పి ఆర్ టి యు టి ఎస్ వ్యవస్థాపకులు కీర్తిశేషులు సామల యాదగిరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం పథకావిష్కరణ జిల్లా అధ్యక్షులు వేం యాకుబ్ రెడ్డి చే నిర్వహించడం జరిగింది. పి ఆర్ టి యు టి ఎస్ సంఘ సేవలో ఉండి ఇటీవల కాలంలో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కోకిల శ్రీరంగం తో పాటు ములుగు మండల అధ్యక్షులు సానికొమ్మ ముకుంద రెడ్డి వెంకటాపూర్ మండల అధ్యక్షులు అడిచర్ల రాజయ్య గోవిందరావుపేట మండల అధ్యక్షులు కనతల నాగేశ్వరరావు ములుగు మండల ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి శివప్రసాద్ వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి వాల్మీకి కమలాకర్ కన్నాయిగూడెం మండల ప్రధాన కార్యదర్శి ఓదెల వేణుగోపాల్ రాష్ట్ర బాధ్యులు ప్రభావతి , చారి , మాతంగి మధు, బొల్లి కొండ శ్రీనివాస్ , అంగోత్ రాజు,సోమా నాయక్ జిల్లా బాధ్యులు *ఏ ప్రమీల , పిట్టల మల్లయ్య, జి మల్లయ్య , మండల బాధ్యులు కే రమేష్ కంచు ప్రభాకర్ సీనియర్ సభ్యులు ఉమాదేవి, సుజన సంధ్య, స్వరూప బి రాజేందరర్ చెన్న ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతరాంని, సర్దార్ సింగ్ ని, ఓదేలు ని, శివరాం ని మరియు మురళి గారిని* ఈ సందర్భంగా శాలువాతో సత్కరించడం జరిగింది. మరియు వారికి పి ఆర్ టి యు టి ఎస్ డైరీ క్యాలెండర్లను బహుకరించడం జరిగింది.





# గ్రామసభ సమావేశంలో పాల్గొన్న వివిధ రకాల అధికారులు

**గుండాల ఫిబ్రవరి 09 (డి డి 9 వార్త)**

ముత్తాపురం గ్రామపంచాయతీలో సాధారణ గ్రామసభ సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ కల్తి రాధా. ఈరోజు గుండాల మండలం ముత్తాపురం గ్రామంలో జరిగిన సాధారణ గ్రామసభ సమావేశం పంచాయతీ కార్యదర్శి సతీష్ అధ్యక్షత నిర్వహించగా ఈ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ, కార్యక్రమంలో ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, మిషన్ భగీరథ, అంగన్వాడి, విద్యారంగంపై వ్యవసాయ శాఖల, అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసి ప్రజలకు అన్ని వేళలు అందుబాటులో ఉండాలని ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయాణం చేయాలని మాట్లాడారు, ఉప సర్పంచ్ తాటి రమేష్ పాల్గొని మాట్లాడుతూ, ప్రజా వృద్దె గ్రామ అభివృద్ధి ప్రజలు అభివృద్ధి చెందాలి, గ్రామాలు అభివృద్ధి చెందాలి ప్రజలు ప్రజాప్రతినిధులకు అధికారులకు కూడా సహకరించాలని కోరారు,ఈ సమావేశంలో రెవిన్యూ అధికారి, కే వెంకటేశ్వర్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్,సీతారామారావు, వ్యవసాయ శాఖ అధికారి బాలరాజు, గ్రిడ్ డిపార్ట్మెంట్ కాశీశ్వర్ రావు, (ఎన్ఆర్ఈజీఎస్) టి ఏ నవీన్, ముత్తాపురం హెడ్మాస్టర్ కృష్ణయ్య, గ్రామపంచాయతీ పరిధిలో గల ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, వార్డు నెంబర్లు,ఆదివాసీ సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనెం రమణబాబు, పూనేం వసంత్,ఈసం చలపతి గ్రామపంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# రామగుండం కార్పొరేషన్ పరిధిలో ముగిసిన ప్రచార పర్వం

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 09 (డిడి9 వార్త):**

రామగుండం కార్పొరేషన్ పరిధిలో గతవారంరోజులనుండిహోరాహోరీగా జోరుగా వాడిగా వేడిగా జరుగుతున్న అభ్యర్థుల ప్రచార పర్వం సోమవారం ఐదు గంటలకు ఎన్నికల నియమ నిబంధనప్రకారంముగిసిందిముగింపు రోజుప్రతి అభ్యర్థితనకంటూఒకప్రత్యేక శైలిలో బైక్ ర్యాలీలు ఊరేగింపులు నిర్వహిస్తూ చివరి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచారాలను ముగించారు ముగింపు అనంతరం ఎవరికి వారే ఎలాగైనా ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేట్ గా గెలవాలనే ధీమాతో రెండవ ప్రణాళికను అమలు చేయుటకు సుదీర్ఘ చర్చలు కొనసాగిస్తున్నారు చర్చల అనంతరం కొంతమంది తమ సహచర అనుచరుల సహాయంతో ఓటుకు నోటు అనే కార్యక్రమాన్ని చేపట్టారు అలాగే ఎన్నికల నియమాలు ప్రకారం బ్రాండ్ షాపులు బార్ షాపులు మందు విక్రయాలను బెల్ట్ షాప్ విక్రయాలను సోమవారం ఐదు గంటలకు ఎక్సైజ్ అధికారులు మూసి వేయించారు దానికి పోలీసులు కూడా పూర్తిస్థాయిలో సహకరించారు కానీ ఈ బ్రాండ్ షాపులు బార్ షాపులు తాళాలు వేసి పక్కనే పాన్ షాపులలో వారి వద్ద కారాబూంది అమ్ముకునే షాపుల్లో బ్రాందీ విస్కీని బీర్లను పెట్టి క్వార్టర్ కు40 రూపాయలు బీరుకు 60 రూపాయల చొప్పున అదనంగా వసూలు చేస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు ఎక్సైజ్ డిపార్ట్ మెంటు పోలీస్ అధికారులకు తెలిసిన చెడి చప్పుడు లేకుండా పోతున్నారు ఇది ఇలా ఉండగా అభ్యర్థుల ప్రచార సరళి ముగిసింది మైకులు మైకు చెప్పులు మౌత్ లు మూగబోయినవి వారం రోజుల హోరాహోరిని పూర్తిస్థాయిలో వీరు నిలిపివేసి విశ్రాంతి తీసుకుంటూ మరొకవైపు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఓటుకు నోటు కార్యక్రమాన్ని విచ్చలవిడిగా చేపడుతున్నారు ఈ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే ఇద్దరు దొరికిపోయారు ఇంకా ఎంతమంది దొరుకుతారో వేచి చూడాల్సిందే ఏది ఏమైనా బాహాటంగా ముగిసిన ప్రచార పర్వంకానీరహస్యంగాకొనసాగుతున్న మందు పంపకాలు డబ్బు పంపకాలు కొనసాగుతున్నవి ఈ మందు డబ్బు పంపకాల వైపే ఓటర్లు కూడా ఆశపడుతూ చూస్తున్నారు

# డార్మెంట్ జనధన్ ఖాతాలు, పెండింగ్ బీమా క్లెయిమ్‌లపై పార్లమెంట్ లో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**జనగామ ఫిబ్రవరి 9(డిడి 9 వార్త )**

ప్రధాన మంత్రి జనధన్ యోజన (PMJDY) కింద ప్రారంభించిన ఖాతాల్లో పెద్ద సంఖ్యలో నిష్క్రియ (డార్మెంట్) ఖాతాలు కొనసాగుతుండటంపై, అలాగే ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (PMJJBY), ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన (PMSBY) కింద క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉండటంపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య గారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై లోక్‌సభలో ఎంపీ డా. కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, జనగాం తదితర జిల్లాల పరిధిలో జనధన్ ఖాతాలు 2023 మార్చిలో 10.80 లక్షల నుంచి 2025 మార్చికి 12.50 లక్షలకు పెరిగాయి. అయితే వీటిలో గణనీయమైన సంఖ్య ఇంకా వినియోగంలోకి రాకపోవడం గమనార్హం.

2026 జనవరి 21 నాటికి వరంగల్ జిల్లాలోనే సుమారు 2.99 లక్షల జనధన్ ఖాతాలు డార్మెంట్‌గా ఉన్నట్లు కేంద్రం అంగీకరించింది. వీటిలో అత్యధికంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద 1.46 లక్షల ఖాతాలు ఉండగా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తదితర బ్యాంకులు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. అయితే బ్యాంకుల వారీగా డార్మెంట్ ఖాతాల వివరాలు కేంద్ర స్థాయిలో నిర్వహించడం లేదని ప్రభుత్వం చెప్పడంతో, పథకాల వాస్తవ ప్రయోజనం ప్రజలకు అందుతోందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఇదే సమయంలో PMJJBY, PMSBY బీమా పథకాల కింద క్లెయిమ్‌లు ఉన్నప్పటికీ, వాటి పరిష్కారంలో ఆలస్యం జరుగుతోందని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. 2026 జనవరి 14 నాటికి PMJJBY కింద 35 క్లెయిమ్‌లు, PMSBY కింద 74 క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. గ్రామీణ, అర్ధనగర ప్రాంతాల ప్రజలు ఖాతాల యాక్టివేషన్, కేవైసీ (KYC) నవీకరణ, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్, బీమా అవగాహన, క్లెయిమ్ పరిష్కారంలో ఇంకా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డా. కావ్య గారు పేర్కొన్నారు. గత ఏడాది జూలై నుంచి అక్టోబర్ వరకు నిర్వహించిన గ్రామ పంచాయతీ సాచురేషన్ క్యాంపెయిన్‌లో నియోజకవర్గ పరిధిలో 1,054 శిబిరాలు నిర్వహించిన విషయాన్ని ఎంపీ స్వాగతించినప్పటికీ, ఇవి సరిపోవని, నిరంతర చర్యలు అవసరమని స్పష్టం చేశారు. డార్మెంట్ ఖాతాలు, పెండింగ్ క్లెయిమ్‌ల సమస్యలు కొనసాగితే ఆర్థిక సమావేశం లక్ష్యం నెరవేరదని పేర్కొన్న డా. కావ్య గారు, బలమైన పర్యవేక్షణ వ్యవస్థ, ఇంటింటా సేవలు, ఆర్బీఐ ఒంబుడ్స్‌మన్ ద్వారా వేగవంతమైన ఫిర్యాదు పరిష్కారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులెవ్వరూ ప్రయోజనాలకు దూరం కాకుండా తాను నిరంతరం పోరాడుతానని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.



## మంత్రి సీతక్క చొరవ రైతులకు
# సాగునీటి సమస్య పరిష్కారం

- జంగాలపల్లి రైతుల ఇబ్బందులు
- పెద్ద చెరువులో తగ్గిన సాగునీరు
- రబీ సాగుకు రైతుల సాగునీటి ఇబ్బందులు
- మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లిన వార్డు మెంబర్లు
- కట్టు కాల్వ వద్ద గేటు వాల్వు ఏర్పాటు



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మన జంగాలపల్లి గ్రామానికి సంబంధించిన పెద్ద చెరువు క్రింద రైతులు 600 నుంచి 700 ఎకరాలు మరియు పెద్ద చెరువు పైన దేవగిరిపట్నం రైతులు 500 ఎకరాలు పంట సాగు చేసుకోవడం జరిగింది కానీ మన పెద్ద చెరువులో నీటి మట్టం చాలా తక్కువ ఉన్నందున మన జంగాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మన పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క ని కలిసి మన జంగాలపల్లి పెద్ద చెరువులో నీటిమట్టం చాలా తక్కువ ఉంది రైతులు పంటలు వేయడం జరిగింది కావున రామప్ప చెరువు నుండి పాకాల కు నీరు పోయే క్రమంలో మన జంగాలపల్లి కట్టు కాల్వ వద్ద ఏర్పాటుచేసిన ఒక గేటు వాల్వు వదిలి మన జంగాలపల్లి పెద్ద చెరువులో నీరు నింపవలసిందిగా కోరడం జరిగింది ఇందుకు సీతక్క మన సమస్యను విని రైతుల బాగు కోసం మన పెద్ద చెరువు లోకి నీరు వదలడం జరిగింది. గత ప్రభుత్వం ఉన్న సమయంలో కూడా మన సీతక్క గారు మన జంగాపల్లి గ్రామంలో ఉన్న చెరువుకి నీరు వదిలి పంటలు పండడానికి తన వంతు సహాయం చేయడం జరిగింది. మన జంగాలపల్లి గ్రామానికి సంబంధించిన రైతులకి ప్రతి సందర్భంలో మన పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క ఎల్లవేళలా అండగా ఉండి పనిచేయడంలో ముందుంటారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లు నలుబోలు శ్రీధర్ బొచ్చు బిక్షపతి మాజీ సింగిల్ విండో చైర్మన్ కునూరు అశోక్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ గుండా మొగిలి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండా రాజిరెడ్డి జక్కుల రవి జంగాలపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సంఘని మహేష్ మరియు జంగాలపల్లి గ్రామానికి సంబంధించిన ఆరుగురు వార్డు మెంబర్లు కాసర్ల రాజ శేఖర్ నూనె సదానందం ఇప్ప విజయ కొత్తూరి సాంబయ్య దూడపాక రఘు భీమ గాని అశోక్ గౌడ్ పాల్గొని పెద్ద చెరువులో నీరు నింపిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులకు జంగాలపల్లి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ములుగు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం రాత్రి సందర్శించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు.

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్ళను సైతం పరిశీలించిన కలెక్టర్, సీ.సీ టీవీలు ఏర్పాటు చేయాలని, ఒక్క సెకను కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంపులు, వీల్ చైర్లు అందుబాటులో ఉండాలన్నారు. బీ.ఎల్.ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు సమాచార వివరాలతో కూడిన స్లిప్పులను వంద శాతం పంపిణీ చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. సదుపాయాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు. అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎంతో అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# స్టేషన్ ఘనపూర్ గడ్డ మీద కాషాయ జెండా ఎగురవేస్తాం-- బిజెపి -జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్



**జనగామ ఫిబ్రవరి 9 (డిడి 9వార్త)**

కాంగ్రెస్ కు ఓటేస్తే ఎన్నికలైన వెంటనే పన్నుల మోత

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మున్సిపాలిటీ కేంద్రంలో స్టేషన్ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల వెంకటరమణ గౌడ్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థుల కమలం పువ్వు గుర్తుకే ప్రజలు తమ ఓటు వేసి ఆశీర్వదించాలని బిజెపి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)గారు కోరారు.

అనంతరం సమావేశ ముఖ్య అతిథి బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ గారు మాట్లాడుతూ "బీజేపీ అభ్యర్థులను ఓట్లతో ఆశీర్వదించండి. భవిష్యత్తులో నిధులు తెచ్చే పార్టీ ఏది, అభివృద్ధి చేసే పార్టీ ఏదో ఆలోచించి ఓటు వేయాలని,కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయకుండా కాంగ్రెస్ కు ఓటేస్తే ఎన్నికలైన వెంటనే పన్నుల మోత మోగుతుందని ప్రజలు గుర్తించాలని,ఇంటి పన్ను, నల్లా పన్నుతో సహా అన్ని రకాల పన్నులు పెంచి ప్రజల నడ్డి విరవడం ఖాయమని, పన్నులు వేసే పార్టీకి ఓటేస్తారో, పనులు చేసే బీజేపీకి ఓటేస్తారో ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి,కమలం పువ్వు గుర్తుకు ఓటెయ్యాలి, అభివృద్ధికి సహకరించాలని అన్నారు.

*కడియం అంటే కమిట్మెంట్ అని గొప్పలు చెప్పే కడియం పార్టీలు మారడంలో,నమ్మిన నాయకులను వెన్నుపోటు పొడవడంలో అసలైన కమిట్మెంట్ తో పని చేస్తున్నాడని,1400 కోట్లతో అభివృధి చేశానని చెప్తున్నాడని,నిజంగా 1400 కోట్లతో అభివృధి చేస్తే,ఈ రోజున నియోజకవర్గంలో ఇంత దారుణమైన పరిస్థితి ఉండేది కాదని అన్నారు.

బీఆర్ఎస్,కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధికి నోచుకోలేదని ,అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు,పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం కాకుండా అలాగే ఉన్నాయి అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని, అభివృద్ధిe పనులు కేవలం శిలా ఫలకాలకే పరిమితమయ్యాయని, ప్రజాధనం దుర్వినియోగమవుతోందని, పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలపై కాంగ్రెస్ నేతలకు చిత్తశుద్ధి లేదని అన్నారు, అదే విధంగా ప్రజలను మభ్యపెట్టే మాటలు తప్ప, కాంగ్రెస్‌కు అభివృద్ధి దృష్టి లేదని స్పష్టం చేశారు.బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజలకే ప్రాధాన్యం, అభివృద్ధికే ప్రాధాన్యం అని, అవినీతికి తావులేని పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలకు తగిన గుణపాఠం చెప్పాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రభారి దొంతి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్‌చిలుక విజయరావు, పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగెందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజిరెడ్డి తోకల ఉమా రాణి,చిల్పూర్ మండల పార్టీ అధ్యక్షులు గంటె ఉపేందర్ యాదవ్,OBC మోర్చా జిల్లా నాయకులు గాజుల సంపత్ గార్లు తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరి(మల్లేపల్లి) స్నాన ఘట్టాలను పరిశీలించిన ఆలయ కమిటీ..

**మణుగూరు. ఫిబ్రవరి 9 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, పాత మణుగూరు లోని ప్రసిద్ధ నీలకంతేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 15 వ తేదీన జరగబోయే శివపార్వతుల కల్యాణం,మరియు మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు వేకువజాముననే పవిత్ర గోదావరి నదికి చేరుకుని పుణ్య స్నానాలు ఆచరించి,నదీమతల్లికి పూజాదికాలు నిర్వహించుకుని, నదీ హారతి ఇచ్చి అనంతరం శివాలయానికి రావడం పూర్వకాలం నుండి కొనసాగుతున్న అనవాయితీ. అందులో భాగంగా నదీస్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా సోమవారం నాడు మణుగూరు శివాలయ కమిటీ చైర్మన్ కూచిపూడి బాబు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మల్లేపల్లి లోని గోదావరి తీరం వరకు వెళ్ళే రహదారి స్థితి గతులను, నదీ ప్రవాహపు లోతును పరిశీలించారు. భక్తులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గమే నా కుటుంబం

- **నా లక్ష్యం, నా ఆలోచన నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం మాత్రమే.**
- **మీ ఆశీర్వాదంతోనే 30ఏళ్లుగా రాజకీయాలలో ఉన్నాను....**
- **మీరు ఇచ్చిన మద్దతుతోనే ఈ రోజు కడియం శ్రీహరి అంటే ఒక బ్రాండ్....**
- **ఎన్నికలు వచ్చాయని ఓట్లు వేయమని వస్తున్నారు....**
- ***బిఆర్ఎస్, బిజీపిలతో అభివృద్ధి జరగదు.**
- **బిఆర్ఎస్, బీజేపీకి ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లే.**
- **రాజయ్య 15ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి ఎం చేశాడు....**
- **అధికారంలో ఉన్నప్పుడే ఎం చేయలేదు ఇప్పుడు ఎలా చేస్తాడు.**
- **నన్ను తిట్టడానికే బిఆర్ఎస్ పార్టీ రాజయ్య ను కూలీగా పెట్టుకుంది..**

**జనగామ ఫిబ్రవరి (డిడి 9 వార్త)**

ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం కావాలి.....11న జరిగే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి..... స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు అలోచించి ఓటు వేయాలని, మీరు వేసే ఓటు అభివృద్ధికి ఉపయోగపడాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ శివునిపల్లి పరిధిలోని 2,3,4,5, మరియు చాగల్ పరిధిలోని 6,7,8,9 వార్డులలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి గారితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పాలకరిస్తూ, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ.... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గమే నా కుటుంబం అని నాకున్న ఏకైక లక్ష్యం, నా ఆలోచన అంతా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మాత్రమే అని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం తోనే 30ఏళ్లుగా రాజకీయాలలో ఉంటున్నానని తెలిపారు. మీ మద్దతుతోనే కడియం శ్రీహరి అనే వ్యక్తి నీతి నిజాయితీకి మారుపేరుగా ఉండగలుగుతున్నని అన్నారు. 30ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఏనాడూ అవినీతి అక్రమాలకు పాల్పడలేదని మీరు ఇచ్చిన అవకాశాన్ని ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఉపయోగిస్తూ నిజాయితీగా పని చేస్తున్నాని వెల్లడించారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే అభివృద్ధి జరిగింది అని చెప్పుకునే విధంగానే నా పని తీరు ఉంటుందని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్, శివునిపల్లి, చాగల్ గ్రామాలలో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయని గత 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న రాజయ్య ఒరగబెట్టింది ఏమి లేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిని మరిచి చిల్లర పనులు, చిలిపి చేష్టలతో నియోజకవర్గ పరువు తీసి చెడ్డ పేరు మాత్రం తెచ్చాడని ఆరోపించారు. పనులు అమ్ముకున్నాడు, పదవులు అమ్ముకున్నాడు, పథకాలు అమ్ముకున్నాడని అలాంటి వ్యక్తిని నమ్మి ఓటు వేస్తే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని సూచించారు. బిఆర్ఎస్, బీజేపీ వాళ్ళు ఓట్ల కోసం వస్తున్నారని వాళ్లకు ఓటు వేస్తే మురుకి కాలువలో వేసినట్లే నని తెలిపారు. బీజెపికి తెలంగాణపై ప్రేమ లేదని తెలంగాణ ఏర్పడి 12ఏళ్ళు అవుతున్నా ఇప్పటివరకు ఒక్క జాతీయ ప్రాజెక్టు ఇచ్చింది లేదు, నిధులు మంజూరు చేసింది లేదని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పై సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని ఆక్షేపించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి 1400కోట్ల నిధులు తీసుకువచ్చానని తెలిపారు. నేడు గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఘనపూర్, శివునిపల్లి, చాగల్ గ్రామాలను కలుపుతూ మున్సిపాలిటీ చేసానని ఇప్పుడు ఘనపూర్ మున్సిపాలిటీని మాడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసుకోవాల్సి ఉందని వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన ఘనపూర్ మున్సిపాలిటీలోని సమస్యలను ముఖ్యమంత్రి గారికి వివరించాగానే తక్షణమే 50కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. అందులో భాగంగానే ఇప్పటికే 25కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని వివరించారు. మరిన్ని అభివృద్ధి పనులు జరగలాన్నా, మీ వార్డులలో సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని అన్నారు. కావున ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు అలోచించి ఓటు వేయాలని మీరు వేసే ఓటు అభివృద్ధికి ఉపయోగపడాలని కోరారు. 11వ తేదీన జరిగే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, వార్డు ఇంచార్జ్ లు, పరిశీలకులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# విద్యతో పాటు వినోదంలోనూ భేష్

- వార్షికోత్సవ వేడుకల్లో ది బెస్ట్
- అంబరాన్ని తాకిన సంబరాలు
- మంత్రముగ్ధులను చేసిన చిన్నారులు నృత్య ప్రదర్శనలు
- ఘనంగా సుధర్శన్ నగర్ కాలనీ బ్రాంచ్ లో సందడి

## వారెవ్వా యూరో "కిడ్స్"







**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి9,(డిడి9 వార్త):** సుధర్శన్ నగర్ కాలనీలోని యూరో కిడ్స్ స్కూల్ లో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు చూసిన వారెవ్వరైనా "వారెవ్వా" అనాల్సిందే అన్నట్లుగా చేసారు చిన్నారులు నృత్య ప్రదర్శనలు.అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో చిన్నారుల ప్రతిభ, ఆత్మవిశ్వాసం, ఉత్సాహం కలగలిసిన నృత్య ప్రదర్శనలతో ఈ వేడుకలు తల్లిదండ్రులు, అతిథులను మంత్రముగ్ధుల్ని చేశాయి ఒక్కో విభాగం నుండి ఒక్కో టీమ్ వచ్చి ఇచ్చిన ప్రదర్శన విశేషంగా ఆకట్టు కున్నాయి. వేడు కల ప్రారంభంలో "ప్రణామం" గీతానికి చిన్నారులు చేసిన ఓపెనింగ్ డాన్స్ అందరినీ మైమరపించింది. అనంతరం "తకిట తకిట తకిడం" పాటకు పిల్లలు చేసిన ఉత్సాహ







భరిత స్టెప్పులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే "ఆ చందమామ నేనే", "కురిసింది మేఘం మేఘం" పాటలపై ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రత్యేకంగా ప్లే గ్రూప్, నర్సరీ, యూరో జూనియర్, యూరో సీనియర్ విద్యార్థులు వారి వయస్సుకు మించిన ప్రతిభతో చేసిన ప్రదర్శనలు అందరి ప్రశంసలు పొందాయి. వేదికపై చిన్నారులు చూపిన ధైర్యం, సమన్వయం, కళాప్రతిభ తల్లిదండ్రుల్లో ఆనందం, గర్వాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా శ్రీమతి సహజ మాధురి హాజరై ప్రసంగించారు. బాల్యం చాలా విలువైన దశ అని, ఆ దశలో పిల్లల పట్ల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు చూపే ప్రేమ, సహనం, ప్రోత్సాహమే వారి భవిష్యత్తుకు పునాది అవుతుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఈ కార్యక్రమం తనను కూడా చిన్ననాటి రోజులకి తీసుకెళ్లిందని అన్నారు. ఈ సందర్భంగా సుధర్శన్ నగర్ కాలనీ బ్రాంచ్ డైరెక్టర్ అనుషా బండా మాట్లాడు తూ, పిల్లలు విద్యతో పాటు కళలు, సంస్కృతి, నైతిక విలువలను పెంపొందించే విధంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఉపాధ్యా యుల కృషి, వల్లే ఈ స్థాయి ప్రదర్శనలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వాతి తెనేటి,ఉపా ధ్యాయులు సుశీల,గీత, తదితరులు పాల్గొన్నారు

